మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 31-07-2025 | సంపుటి : 14 | సంచిక :55 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 31-07-2025 | Volume :14 | Issue:55 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# ఉత్తమ్ బ్రో .. నేను అలిగిన పో..

## నాగార్జున సాగర్ వెళ్లకుండా సైడ్ అయిన మంత్రి కోమటిరెడ్డి



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోపం వచ్చింది. ఉత్తమ్ బ్రో.. నేను అలిగిన పో.. అంటూ ఇంటికి వెళ్లిపోయారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నేను ఏమైనా ఆయనకు సబ్ ఆర్డినేట్ నా? ఆయన ఎన్నిగంటలు ఆలస్యంగా వచ్చినా ఎదురు చూడలా..? నేనూ మంత్రినే.. నాక్కూడా ఆత్మగౌరవం ఉంది. కనీసం లేట్‌గా వస్తానన్న సమాచారం కూడా ఇవ్వలేదంటూ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లిపోయారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. మంగళవారం నాగార్జునసాగర్ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టులో చోటు చేసుకున్న పరిణామం ఇది. బేగంపేట ఎయిర్ పోర్టు దాకా వెళ్లి సాగర్‌కు వెళ్లకుండానే సైడ్ అయిపోయారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.

షెడ్యూల్ ప్రకారం నాగార్జునసాగర్ గేట్లు ఎత్తేందుకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ మంగళవారం బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి నాగార్జున సాగర్ వెళ్లాలి. అందుకోసం తనను ఉదయం 9 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు రావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఉత్తమ్ చెప్పినట్టే తాను ఉదయం 9గంటల వరకే బేగంపేటకు చేరుకున్నానన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

కోమటిరెడ్డితో పాటు అడ్లూరి లక్ష్మణ్ కూడా ఉదయాన్నే ఎయిర్‌పోర్ట్‌కు వచ్చారు. కానీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాత్రం 10గంటల వరకు రాలేదన్నారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గంట పాటు ఆయన కోసం ఎదురుచూసిన కోమటిరెడ్డి అలిగి ఎయిర్ పోర్ట్ నుంచి వెనక్కి వెళ్లిపోయారు. ఉత్తమ్ తీరుపై అసహనం వ్యక్తం చేసిన వెంకట్ రెడ్డి తన సాగర్ టూర్‌ను రద్దు చేసుకున్నారు.

మరోవైపు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేకుండా లక్ష్మణ్‌తో కలిసి నాగార్జున సాగర్ కు హెలికాప్టర్‌లో వెళ్లారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు నీరు విడుదల చేశారు. ఇక బేగంపేట ఎయిర్‌పోర్ట్ ఎపిసోడ్‌పై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎలా స్పందిస్తారో చూడాలి మరి

# సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ..

## కీలక అంశాలపై చర్చ



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది.ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

## బీసీ రిజర్వేషన్ల కోసం 72 గంటల దీక్ష

పంజాగుట్ట, జూలై 30: స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెల్లడించారు. ఇందిరాపార్క్‌లోని ధర్నా చౌక్‌లో ఆగస్టు 4వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు తన దీక్ష కొనసాగుతుందని ప్రకటించారు. హైకోర్టు చెప్పిన గడువులోగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ఎంత ముఖ్యమో.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడమూ అంతే ముఖ్యమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకపోవడం, బీసీ బిల్లులపై రాష్ట్రపతి

2 లో



# భారత్‌తో ట్రేడ్ డిల్ ఇంకా కుదరలేదు



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపులో బిజీగా ఉన్నారు. మిత్ర దేశం, శత్రు దేశం అని చూడకుండా అన్ని దేశాలపై సుంఖాలు బాదేస్తున్నారు. దారికి వచ్చారా ఒకే.. లేదంటే కాచుకోండి అంటూ హెచ్చరిస్తున్నారు. ట్రేడ్ డీల్ కుదరకపోతే దబిడి దిబిడి అంటున్నారు ట్రంప్. భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా కుదరలేదన్నారు ట్రంప్. ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదరకపోతే గరిష్ఠంగా 25 శాతం సుంకాలు విధించే అవకాశం ఉందన్నారు. 20 నుంచి 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని స్పష్టం చేశారు అమెరికా అధ్యక్షుడు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ తమపై భారీగా సుంకాలు విధించిందని ట్రంప్ ఆక్షేపించారు.

ఆగస్టు 1 సుంకాల విడుదల లిస్టులో యూరోపియన్ యూనియన్, మెక్సికో ఉన్నాయి. %జుఖ% నుంచి కంపెనీలు కొట్టు కట్టేసి, అమెరికా బాట పట్టేలా వ్యూహం పన్నారు ప్రపంచపు పెద్దన్న. ఇక మన దేశంపై ట్రంప్ బాదుడు తగ్గించడానికి మనవాళ్లు చర్చల మంత్రం పఠిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా కామెంట్స్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఇప్పటికే యూరోపియన్ యూనియన్, మెక్సికో ఉత్పత్తులపై 30 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. అక్రమ వలసదారులు, మత్తు పదార్థాలు అమెరికాలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి మెక్సికో ప్రభుత్వం తమకు చక్కగా సహకరిస్తోందని, ఆ దేశానికి రాసిన లేఖలో ట్రంప్ ప్రశంసించారు. యూరోపియన్ యూనియన్‌లో 27 సభ్య దేశాలు ఉన్నాయి. ఈయూ నుంచి వాహన, ఔషధ, వైద్య కంపెనీలు అమెరికాకు తిరిగి వచ్చేలా, వాళ్లపై భారీగా టారిఫ్ వడ్డించారు ట్రంప్. పన్నుల భారం తట్టుకోలేక ఆయా కంపెనీలు అమెరికాలో తమ ఉత్పత్తులను తయారు చేస్తాయని ఈ ఎత్తుగడ పన్నారు ట్రంప్. ఇప్పటిదాకా 24 దేశాలతోపాటు ఈయూపై టారిఫ్‌లను ప్రకటించారు. మరికొన్ని దేశాలపై సుంకాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఏ రెండు దేశాల మధ్యనైనా సరే టారిఫ్‌లు ఒకేరకంగా ఉండాలని ట్రంప్ వాదిస్తున్నారు. ఒక దేశం నుంచి వచ్చే దిగుమతులపై అధికంగా సుంకాలు వసూలు చేస్తూ.. అదే దేశానికి ఎగుమతయ్యే మన ఉత్పత్తులపై సుంకాలు తక్కువగా ఉండాలని కోరుకోవడం న్యాయం కాదంటున్నారు ట్రంప్.

ఇక తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై అమెరికా, భారత్ చాలా నెలలుగా పనిచేస్తున్నాయి. ఈ ఏడాది చివర్లో పూర్తి స్థాయి ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు మార్గం సుగమమవుతుందంటున్నారు. అయితే, పూర్తి స్థాయి ఒప్పందం ఎప్పుడు ఖరారవుతుందో క్లారిటీ లేదు. తాత్కాలిక ఒప్పందం ఖరారైతే, అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న దేశాల జాబితాలో ఇండియా చేరుతుంది.

# ఈడీ అధికారులతో ముగిసిన ప్రకాష్ రాజ్ విచారణ




బెట్టింగ్ యాప్స్ కేసులో వదల బొమ్మాళీ అంటూ ఈడీ దూకుడు పెంచింది. దీనిలో భాగంగా విచారణకు రావాలంటూ, రానా, ప్రకాష్‌రాజ్, మంచులక్ష్మికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో నటుడు ప్రకాశ్ రాజ్ ఈడీ ముందు హాజరయ్యారు. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు జరుపుతోంది. బెట్టింగ్ యాప్‌లకి సంబంధించి మనీలాండరింగ్, హవాలా లావాదేవీల ఆరోపణలపై ఈడీ ఫోకస్ చేసింది. మొత్తం 36 బెట్టింగ్ యాప్స్‌కి సంబంధించిన ప్రమోషన్స్‌పై సెలబ్రిటీలపై కేసులు నమోదు చేశారు తెలంగాణ పోలీసులు. ఓ బెట్టింగ్ యాడ్ ప్రమోషన్‌లో ప్రకాష్‌రాజ్ నటించడంతో అతనిపైనా కేసు నమోదైంది. 10రోజులక్రితం నోటీసులు ఇవ్వడంతో ఈరోజు ఈడీ ముందు హాజరయ్యారు ప్రకాష్‌రాజ్.

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్, మనీ లాండరింగ్ వ్యవహారాలకు సంబంధించిన దర్యాప్తును ఈడీ అధికారులు స్పీడప్ చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసుకు సంబంధించి, విచారణకు హాజరు కావాలని టాలీవుడ్ ప్రముఖ నటీనటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న విచారణకు రావాలని దగ్గుబాటి రానాను ఆదేశించింది. ఈ నెల 30న విచారణకు హాజరు కావాలని ప్రకాష్‌రాజ్‌కు, ఆగస్టు 13న ఎంక్వైరీకి రావాలని మంచులక్ష్మికి నోటీసులు జారీ చేసింది.

బెట్టింగ్ యాప్‌లతో జరిగిన అగ్రిమెంట్లు, బ్యాంక్ ఖాతాల వివరాలు తీసుకుని రావాలని టాలీవుడ్ సెలబ్రిటీలను ఆదేశించింది. ఇక ఇదే కేసులో పేర్లున్న మిగతా నటీనటులకు సైతం దశలవారీగా సమన్లు జారీ చేయనున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సలర్లపై విచారణ జరుగుతోంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలో పోలీసులు నమోదు చేసిన %ఖీ×=%ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తోంది.

బెట్టింగ్స్ యాప్స్ వల్ల తెలంగాణ ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆన్‌లైన్ యాప్స్‌ను

2 లో

# ఖమ్మం, నల్లగొండ మంత్రులు సీఎంను పని చెయ్యనివ్వట్లే!



ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు చెందిన మంత్రుల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పని చెయ్యనివ్వడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆరోపించారు. 19 నెలల కాంగ్రెస్ పాలనలో రైతు బంధు సహా ఏ సంక్షేమ పథకం సక్రమంగా అమలు కావడం లేదన్నారు. దాంతో ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. ఎరువుల పంపిణీ అంశంలో చర్చకు సిద్ధమా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సవాలు విసిరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో మంగళవారం తొలిసారి ఖమ్మం వచ్చిన ఆయన స్థానికంగా నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి బదులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలో పాదయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం

2 లో

# ఈడీ అధికారులతో ముగిసిన ప్రకాష్ రాజ్ విచారణ

విచ్చలవిడిగా ప్రమోట్ చేయడంతో.. ప్రజలు కూడా ఆకర్షితులై.. వాటిలో డబ్బులు పెట్టి నష్టపోయారు. కొందరు లక్షలాది రూపాయలు కోల్పోయారు. దీంతో బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ప్రమోటర్స్‌గా ఉన్న సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్ పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్.. %జుజ×=% నమోదు చేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోటింగ్ చేసినందుకు కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఈడీ గుర్తించి ఈసీఐఆర్ నమోదు చేసింది. మనీ లాండరింగ్ కోణంలో కూడా ఈడీ దర్యాప్తు సాగుతోంది.

# ఖమ్మం, నల్లగొండ మంత్రులు సీఎంను పని చెయ్యనివ్వట్లే!

తెచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బీసీలకు కాదని ముస్లిం రిజర్వేషన్ అని ఆరోపించారు. ముస్లింలకు బీజేపీ వ్యతిరేకం కాదన్న ఆయన.. ముస్లింలకు 10 శాతం ఈబీసీ రిజర్వేషన్, 4 శాతం రిజర్వేషన్ అమలులో ఉందని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్సు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కేంద్రంపై బురద చల్లుతూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.హైదరాబాద్ జీహెచ్‌ఎంసీలో బీసీల సీట్లలో 32మంది ఎంఐఎం అభ్యర్థులు గెలిచారని, తద్వారా బీసీల రిజర్వేషన్ కోటా బీసీలకు దక్కకుండా పోయే పరిస్థితి ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల పని అయిపోందన్న రాంచందర్‌రావు.. పశ్చిమబెంగాల్ నాయకులను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని కమ్యూనిస్టు నేతలు బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు. ఖమ్మంను ఒకప్పుడు కమ్యూనిస్టుల గడ్డ అనేవారని, ఇకపై ఖమ్మం బీజేపీ అడ్డా కాబోతుందని తెలిపారు. ఇక, కేంద్ర ప్రభుత్వం ఎరువులు సక్రమంగా సరఫరా చేయడం లేదని జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచన చేశారు. 2024-25లో 9.80 లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా రాష్ట్రానికి వచ్చిందని, 2024లో 12.47లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యూరియా అసలు ధర రూ.1990 ఉంటే బస్తాకు రూ.1423 సబ్సిడీ ఇచ్చిందని, డీఏపీ బస్తా రూ.2440 ఉంటే కేంద్రం రూ.1090 సబ్సిడీ ఇస్తోందన్నారు. ఎరువులు పంపిణీపై తనకు అవగాహన లేదన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. దమ్ముంటే ఎరువులపై తనతో చర్చకు రావాలని సవాలు చేశారు. తాను చెప్పేది అసత్యమైతే బీజేపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని, అదే తుమ్మల తప్పయితే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, ఇందుకు నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం 72 గంటల దీక్ష

స్పందించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు న్యాయ పోరాటం చేయట్లేదని ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం యునైటెడ్ ఫూలే ఫ్రంట్(యూపీఎఫ్), బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. బీసీ బిల్లులను అసెంబ్లీలో ఆమోదించే సమయంలో అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు.. ఇప్పుడు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నమూ చేయడం లేదని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన ధర్నాను ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీనే పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు కూడా ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుళ్లకుండా, పార్టీ పరంగా ధర్నా చేస్తామని చెప్పడం బీసీలను వంచించడమేనని ధ్వజమెత్తారు.

# కలర్ రత్న పురస్కార అవార్డు అందుకున్న మునిగల కరుణాకర్



**నమస్తే హైదరాబాద్ :**అవార్డుకళా రత్న పురస్కారం సఫల్ భారత్ ఢిల్లి ద్వారా అందజేశారు ఈ అవార్డ్ గ్రహీత ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామానికి చెందిన మునగాల కరుణాకర్ తండ్రి ఏసురత్నం ధర్మపురం గ్రామానికి చెందిన కరుణాకర్ కి అవార్డు రావడం ధర్మపురం ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు



# నేడే పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ రాక

**నమస్తే హైదరాబాద్ :** :మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థపాక అధ్యక్షులు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పట్టణం లోని ఆర్ అండ్ బి అతిధి గృహానికి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రానున్నట్లు మహాజన సోషలిస్ట్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి రావినూతల ముత్తు మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం పత్రిక సమావేశం నిర్వహించి ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మరణించిన పట్టణం లోని ఆది ఆంధ్రా కాలనీ కి చెందిన ఎమ్మార్పీఎస్ మొదటి తర ఉద్యమ నాయకుడు సూరపోగు శ్యాం మాదిగ చిత్ర పటానికి నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తారు.కావున కందుకూరు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి, ఎంఎస్ఎఫ్, ఎం ఈ ఎఫ్ వివిధ అనుభంద సంఘాల నాయకులు మంద కృష్ణ మాదిగ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన తెలిపారు.

# ప్రకృతి శక్తి శిక్షణకు విస్తృత స్పందన - TEM శిబిరానికి సీట్లు పూర్తి




**హైదరాబాద్, జూలై 30 (నమస్తే హైదరాబాద్):**ప్రకృతి శక్తుల ఆధారంగా ఆరోగ్యాన్ని పొందే ట్రెడిషనల్ ఎనర్జీ మెడిసిన్ (%ఒజువీ%) శిక్షణ కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుత స్పందన లభించింది. ఆగస్టు 1 నుంచి 4 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న నాలుగు రోజుల ఈ ప్రత్యేక శిక్షణ శిబిరానికి సంబంధించి అన్ని సీట్లు ముందుగానే నిండిపోయినట్లు నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు.

బెంగళూరుకు చెందిన హెూలిస్టిక్ హీలర్ డా. బసవరాజ్ అభివృద్ధి చేసిన %ఒజువీ% పద్ధతికి దేశవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోంది. మందులపై ఆధారపడకుండా ఆరోగ్యంగా జీవించే మార్గాన్ని %ఒజువీ% ద్వారా చూపించేందుకు ప్రతి వయస్సు వారిలోనూ ఆసక్తి పెరిగినట్టు తెలుస్తోంది.



హైదరాబాదులోని వంశీ హెూలిస్టిక్ సెంటర్, బసవ అక్కు అకాడమీ (బెంగళూరు), గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణలో పాల్గొనాలనే ఆసక్తి అత్యధికంగా ఉండటంతో, ముందస్తుగా అన్ని నమోదు సీట్లు బుక్ అయినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆరోగ్యంపై శాస్త్రీయ అవగాహన కలిగించేందుకు, హీలింగ్ ఫీల్డ్స్‌లో ఉన్నవారు, థెరపిస్టులు, హెూమ్ హెల్త్ వర్కర్లు, హీలర్లు, యువత, గృహిణులు వంటి విభిన్న వర్గాల నుంచి పెద్దఎత్తున స్పందన లభించిందని వంశీకృష్ణ తెలిపారు.

ఇప్పటికే %ఒజువీ% పద్ధతిలో లక్షలాది మంది ఆరోగ్య ప్రయోజనాలు పొందగా, ఈ శిక్షణలో పాల్గొనేవారు తమ శరీర శక్తుల చైతన్యత, రంగుల ఆధారిత చికిత్స, శ్వాస నియమాలు, ఆహార నియమాలు వంటి అంశాల్లో ప్రామాణిక మార్గదర్శకతను పొందనున్నారు. ముందస్తుగా నమోదు చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే ఈ శిక్షణ అందుబాటులో ఉండనుంది. స్పాట్ రిజిస్ట్రేషన్ లేదని ఇప్పటికే ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే..

# మహంకాళి నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ రెండు గల్లీలలో సీసీ రోడ్ల నిర్మాణం చాలా కాలం నుండి పెండింగులో ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి మహంకాళి నగర్ కాలనీ లో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్,



సత్తయ్య, సంతోష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యూకే సినీ ప్లెక్స్ ని ప్రారంభించిన సినీ నిర్మాత, తెలంగాణ చలచిత్ర టీవీ థియేటర్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజు

## - పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నేత సాయి జన్ శేఖర్





**ఉప్పల్, జూలై 30 (నమస్తే హైదరాబాద్ ):** నాచారం మెయిన్ రోడ్ లో నూతనంగా నిర్మితమైన యుకే సినిప్లెక్స్ ని సినీ నిర్మాత , తెలంగాణ చలనచిత్ర, టీవీ, థియేటర్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు ఉదయ్ కుమార్ కి శుభకాంక్షలు తెలిపారు.హైదరాబాద్ కు కొత్త సినిమా ప్రపంచం యూకే సినీప్లెక్స్ నాచారం! అత్యంత విలాసవంతమైన అనుభవం. వినోదానికి నూతన శిఖరం అని వారు తెలిపారు.నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళుతోంది నాచారం హృదయంలో నూతనంగా ప్రారంభమవుతున్న యూకే సినీప్లెక్స్, ఒక విలాసవంతమైన 4-స్క్రీన్ మల్టిప్లెక్స్, ఇది కేవలం సినిమా థియేటర్ మాత్రమే కాదు ఇది ఓ అనుభూతి. అత్యాధునిక సాంకేతికతతో పాటు, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని మృదువైన సీటింగ్, ప్రీమియం రీక్లైనర్లు, సౌకర్యవంతమైన సోఫాలు, అటమోస్ సౌండ్, లేజర్ ప్రొజెక్షన్ మరియు సిల్వర్ స్క్రీన్లు %-% ప్రతి అంశం ప్రేక్షకులను ఒక సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందించబడింది. దీనితో పాటు, లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్విచ్లు, డెజర్టు వంటి రుచికరమైన ఫుడ్ %ఒ% బివరేజెస్ కూడా అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు.

యూకే సినీప్లెక్స్ నాచారం లో ఆగస్టు 31 నుండి ప్రజలకు అందుబాటులోకి రానుంది వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మల్లాపూర్ ఎస్. సి. బస్తి వాసులు

## మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో





**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి సహకారం తో నిధులు మల్లాపూర్ డివిజన్ ఎస్సీ బస్తి ఈ రోడ్ల నిర్మాణం కోసం 74 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. బుధవారం మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరైన నేపథ్యంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం, స్వీట్స్ పంచడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దంతురి రాజు గౌడ్, పీజీ. సుదర్శన్, బెల్లం గట్టయ్య, నెమలి అనిల్, కోయగూర బాలరాజ్, మక్తల బాలరాజ్, జెమిలా భేగం, సురేష్, పసియుద్దీన్, మనోహర్, ఎస్ వి. కిట్టు, జానీ భాయ్, జోష్, శ్రీనివాస్, రాజేష్, పర్వతాలు, మల్లు భాయ్, సతీష్, ఉపేందర్ రెడ్డి, కయూమ్, ఫిరోజ్, శైలజ, సోనీ, ఇర్షెత్ భాను, శ్రావణి గౌడ్, నాజమా సునీత, మైథిల్ శ్రీను బస్తీ వాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత సాఫ్ట్‌వేర్ శిక్షణ





**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత సాఫ్ట్‌వేర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) యుగంలో నైపుణ్యాలు కలిగిన వారికి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మరింత పెరుగుతాయి. లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ మన కళాశాల విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ ఉచిత శిక్షణను అందిస్తోంది. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల కెరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ "ప్రస్తుత కాలంలో ఏ ఉద్యోగానికైనా కంప్యూటర్ నైపుణ్యాలు తప్పనిసరి. ఈ నైపుణ్యాలు లేకపోతే ఉన్నత చదువులు చదివినా ప్రయోజనం ఉండదు. వృత్తి, వ్యాపారం, లేదా ఉద్యోగం ఏదైనా, కంప్యూటర్ పరిజ్ఞానం అనేది కచ్చితంగా అవసరం. విద్యార్థులందరూ ఈ శిక్షణా తరగతులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ యమున మాట్లాడుతూ "ఈ శిక్షణా కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగుతుంది. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజూ హాజరై ఈ శిక్షణ ద్వారా ప్రయోజనం పొందాలని సూచించారు. లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ సంజయ్ మాట్లాడుతూ "ఇటువంటి శిక్షణకు బయట వేలాది రూపాయలు ఖర్చు అవుతుంది. ఫౌండేషన్ అందిస్తున్న ఈ ఎంఎస్ ఎక్సెల్ , పవర్ బి ఐ , పైథాన్ ప్రొగ్రమింగ్ , సైబర్ సెక్యూరిటీ , ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ కోర్సెస్ ఉంటాయని ఉచిత అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని," కోరారు.

# తిలక్ నగర్ లో సైడ్ డ్రైన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి.



**కాజిపేట్ జూలై 30 (నమస్తే హైదరాబాద్)** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 63వ డివిజన్లోని తిలక్ నగర్ లో సైడ్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 63వ డివిజన్లో ఉన్న అన్ని వీధులలో సిసి రోడ్లు మంచినీటి పైప్ కనెక్షన్లు కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోముడి గ్రామం వరకు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకి రెండు కోట్లు మంజూరు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో స్థానికులు పోగుల రాకేష్ ఇంద్రక్క రవీందర్ దాస్ అక్షయ్ ఆసిఫ్ వర్కి ఇన్స్పెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హౌచెరువుల అభివృద్ధికి,సుందరీకరణకు హౌఅవసరమైన చర్యలు చేపట్టాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే హౌఅరెకపూడి గాంధీ అధికారులను ఆదేశించారు.బుధవారం హౌమియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెరువుల అభివృద్ధి,సుందరీకరణ పనులపై ఎమ్మెల్యే హౌగాంధీ హౌకార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్,ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలోని బక్షి కుంట,రేగులకుంట, పటేల్ చెరువు , గంగారాం పెద్ద చెరువు ల సుందరికరణ లో భాగంగా న్యాయ చిక్కులు, కోర్ట్ పరిధిలో ఉండడంతోహౌహౌసుందరీకరణహౌహౌహౌపనులకు ఆటంకం ఏర్పడిందని, దీంతో హౌపనులలో జాప్యం నెలకొందని, హౌత్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ హౌవంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి చెరువుల అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువుల చుట్టూ స్థలాల యజమానులతో చర్చించి ఎటువంటి ఆటంకం లేకుండా పనులను పూర్తి స్థాయిలో చేపట్టాలని అన్నారు. యజమానులు కూడా సహకరించి చెరువుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.చెరువులలో కలుషిత నీరు కలువకుండా చర్యలు చేపట్టాలని,చెరువు కట్టల బలోపేతం, చెరువుల పైన గ్రీన్ కవర్ పెంచడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ హౌ శ్రీనివాస్ ,ఈఈ నారాయణ, డీఈ హౌనళిని, ఏఈ హౌలక్ష్మీ నారాయణ, ఏఈ హౌశ్రీనివాస్, ఏఈ హౌశశాంక్హౌ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ ఎస్ హెచ్ ఓ గా బాలస్వామి




**ఘట్కేసర్ జూలై 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్స్టేషన్లో 30 జూలై 2025న నూతన ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాలస్వామి.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి చిలుకానగర్ లో అమానుష్య ఘటన

## -పగడాల సునీల్ అనే అంబులెన్స్ సర్వీస్ చేసే వ్యక్తిని చితక బాదిన రహీం అనుచరులు










**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్ ):** చిలకానగర్ ఆదర్శ్ నగర్ లో నివాసం ఉంటూ మానవత్వంతో డెడ్ బాడీలను అంబులెన్స్ ద్వారా సేవలందిస్తూ, పేదలకు తక్కువ ప్రైజ్ తో, అనాథలకు సునీల్ ఉచితంగా సర్వీస్ అందిస్తున్నారు. రహీం చిలుకా నగర్ ప్రాంతంలో ఉంటూ అంబులెన్స్ సర్వీస్ అందిస్తున్నారు. సునీల్ చేసే సేవకు తమకు గిరాకీ రావడం లేదని కక్ష్య పెట్టుకున్నారు. రహీం ప్లాన్ ప్రకారం ఆదర్శ్ నగర్ లోని ఓ శ్మశాన వాటికకి సునీల్ ను గుర్తు తెలియని వ్యక్తి లా అంబులెన్స్ కావాలని శ్మశాన వాటిక వద్దకు రప్పించారు.సునీల్ ఆదర్శ్ నగర్ శ్మశాన వాటిక వద్దకు రావడంతో రహీం, ఇమ్రాన్ రషీద్ ఇబ్రహీం తో పాటు పది మంది ముక్కుమూడిగా సునీల్ పై దాడి చేశారు.దాడి చేసిన అనంతరం సునీల్ అంబులెన్స్ లోనే తీసుకెళ్లే ప్రయత్నం చేయడంతో అంబులెన్స్ నుండి సునీల్ దూకి ప్రాణాలు కాపాడుకోవడం జరిగింది. ఈ నెల 28న రాత్రి జరగగా ఒక్కరోజు ఒక హెడ్ కానిస్టేబుల్ నెగ్లెక్ట్ చేశారని తెలుస్తుంది. సునీల్ ను కొట్టిన విడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానికులు అండతో మళ్ళీ పోలీస్ స్టేషన్ కు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు సునీల్ కి మద్దతుగా ఉప్పల్ పిఎస్ కి వచ్చి నిరసన తెలిపారు.ఇన్స్పెక్టర్ చొరవతో మాట్లాడి నిందితులను అరెస్ట్ చేసి, చట్టం ప్రకారం చర్యలు చేపడుతామని చెప్పడంతో పోలీస్ స్టేషన్ నుండి బీజేపీ, విశ్వ హిందూపరిషత్ నాయకులు వెళ్ళిపోయారు.చిలుకా నగర్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సునీల్ ను విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, బీజేపీ నాయకులు గోనె శ్రీకాంత్ పరామర్శించారు. నిందితులపై హత్యాయత్నం కేసులు నమోదుచేసి, కటినంగా శిక్షించాలని, నిందితులకు మద్దతు పలిసిన కానిస్టేబుల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సావర్కర్ నగర్ లో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్




**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్):** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ అధికారులకు సూచించారు. నాచారం డివిజన్ లో 50 లక్షల రూపాయల వ్యయంలో సావర్కర్ నగర్ లో జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బుధవారం అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.సావర్కర్ నగర్ లో రోడ్డు నిర్మాణం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే సావర్కర్ నగర్ లో నెలకొన్న మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ సమస్యను కూడ తొందరలోనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ పేర్కొన్నారు. తన దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్, బి ఆర్ ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, సంతోష్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, కాలనీవాసులు రామ్ రెడ్డి, రమేష్, పోలీస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# దాసరి దశరథ కుటుంబానికి అండగా నిలిచిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్

## - రెండు లక్షల 50 వేల ఆర్థిక సాయం చేసి అండగా నిలిచిన యూత్ కాంగ్రెస్ నేతలు, మిత్రులు

**ఉప్పల్, జూలై 30( నమస్తే హైదరాబాద్ ):** హబ్సిగూడ డివిజన్ వాసవి నగర్ కి చెందిన మాజీ కాంగ్రెస్ నాయకుడు దాసరి దశరథ ఇటీవల మరణించారు. మృతిని కుటుంబానికి అండగా ఉంటానని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ అండగా ఉంటానని హామీ ఇచ్చిన నేపథ్యంలో వారి కుటుంబానికి పుపల శ్రీరాములు .2 లక్షల రూపాయలను దశరథ సతీమణి దాసరి మమత పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి కుటుంబానికి అండగా నిలిచారు. దశరథ మిత్రులు 50 వేల రూపాయలు సతీమణి దాసరి మమత కి అందజేసి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు . ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి కిషోర్,కాంగ్రెస్ నాయకులు టిల్లు, చందు, గౌతమ్, గిరి,కిష్ణ, వెంకట్,శ్రీను, ఉష, రాహుల్, అర్జున్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఆంక్షలు ఉల్లంఘిస్తే చర్యలు సీఐ వెంకటేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నెల్లూరు పోలీస్ వారు విధించిన ఆంక్షలను,ఉల్లంఘించిన వారి పై చర్యలను తీసుకుంటామని సీఐ కె వెంకటేశ్వరావు తెలిపారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా కందుకూరు సర్కిల్ ప్రాంతంలోని కందుకూరు మండలం , ఉలవపాడు మండలం లోని ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పోలీస్ హెచ్చరిక చేశారు. హెచ్చరిక ప్రజలు గుంపులు గుంపులుగా వెళ్ళటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం, వివాదాస్పద ఫ్లెక్సి లు ఏర్పాటు చేసిన,పర్యటనకు జన సమీకరణ చేసి ప్రైవేటు ట్రావెల్స్ ద్వారా జనాన్ని తరలించటం చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ప్రజలు ర్యాలీగా నెల్లూరుకి బయలుదేరిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామని చెప్పారు.

# మా రూటే సపరేటు.... మూడు పూలు ఆరు కాయల కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా....







**నమస్తే హైదరాబాద్ :** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎదేచ్చగా ఇసుక రవాణా కొనసాగింపు. పర్మిషన్ ఉందా లేదా అంటే నా ఇష్టం నా రాజ్యం నేను ఎవరికి భయపడేది లేదు ఎవరైతే నాకేంటి. మరి ఇటువైపు మైనింగ్ రెవెన్యూ పోలీస్ వ్యవస్థ ఎక్కడ. పర్మిషన్ ఉన్న వాహనాలు ఆదివారం రోజు సెలవు ప్రభుత్వం పండగలకు గవర్నమెంట్ హాలిడే ఉన్నప్పుడు ఇసుక రవాణా జరగకూడదు. దానికంటూ ఒక నియమ నిబంధనలు సమయం ఉంటుంది. కానీ ఇక్కడ భిన్నంగా ఉదయం 4 గంటల నుండి రాత్రి సమయంలో కూడా యదోచ్ఛగా ఇసుక రవాణా జరుగుతుంది. దీనికి తోడు టిప్పర్లకు ఇసుక ట్రాక్టర్లను కండిషన్ ఏంటి అసలు ఎవరు నడిపిస్తున్నారు వాటిని లైసెన్స్ ఉందా మైనర్ల లేక ఎవరు నడిపిస్తున్నారు కండిషన్ ఏంటి షాపింగ్ భోగి నెంబర్ ఏంటి అసలు నెంబర్ ప్లేట్లో ఉన్నాయా లేవా అనే పలు అంశాలను తనిఖీ చేయవలసిన ఆర్టీవో ఎక్కడ కనిపించకపోవడం ఆశ్చర్యానికి రోడ్లపై అధిక స్పీడ్ తో వాహనాలు వస్తున్న కూడా దాని వైపు చూడకపోవడం ఏంటి అసలు ఆర్టీవో ఉన్నారా లేరా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు జిల్లా ప్రజలు . వీటికి తోడు టిప్పర్ల సంగతి దేవుడెరుగు. పర్మిషన్ ఉన్నాయి ఎన్ని లేనివి ఎన్ని అసలు తనిఖీ చేస్తే కదా బయటపడేటివి. మరి తనిఖీలు ఎక్కడ.ఇసుక ట్రాక్టర్లు పర్మిషన్ ఎన్నింటికి తీసుకున్నారు ఎన్ని నడుస్తున్నాయి. అంటే అధికారుల వద్ద జవాబు లేదు. ఎవరికి వారు యమునా తీరు అన్నట్లుగా విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతుంది. మరి ఇది ఎవరి ఆధ్వర్యంలో జరుగుతుంది. ఎవరి సమక్షంలో జరుగుతుంది. అరికట్టవలసిన అధికారులు ఎక్కడ కనీసం ఎమ్మెల్యే కైనా ఈ విషయం తెలుసా. తేట తెల్లగా 24 గంటలు అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుంటే అసలు అధికారులు ఏం చేస్తున్నారు సంబంధిత అధికారులు ఎక్కడ ఉన్నారు. అది కూడా రోడ్లపై అధిక స్పీడుతో టిప్పర్లు ఇసుక ట్రాక్టర్లు వేగంతో రోడ్లపై వెళ్తున్నాయి. అసలు రోడ్లపై బైక్ ఆటో కార్ వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేతులు పెట్టుకొని ప్రయాణిస్తున్న ప్రయాణికులు గ్రామస్తులు. మరి ఏది ఏమైనా జిల్లా వ్యాప్తంగా అధిక మొత్తంలో ఇసుక రవాణా జరుగుతుంది. మైనింగ్. రెవెన్యూ. పోలీస్ వ్యవస్థ. ఈ విషయంపై స్పందిస్తారా లేదా. లేదా ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ వీటిపై ప్రత్యేక కమిటీ ఏసి అసలు ఏం జరుగుతుంది ఎవరు హస్తముంది అనేది క్లుప్తంగా వివరాల సేకరించి. పర్మిషన్ పేరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లు అయితేనేమి టిప్పర్లు అయితేనేమి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు గ్రామస్తులు. అదేవిధంగా మన నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా డంపులు చేసి సమయపాలన లేకుండా. ఇష్టానుసారంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రత్యేకంగా అధికారులను నియమించి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్ట వేయవలసిందిగా అధికారులను ఎమ్మెల్యేలను కోరుతున్నారు గ్రామస్తులు . అక్కడక్కడ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు జరుగుతున్నాయి కానీ మిగతా సంబంధిత అధికారులు ఎక్కడ ఉన్నారు. మైనింగ్ రెవెన్యూ అధికారులు ఎక్కడ. అసలు డంపింగ్ యార్డ్ వద్ద ఏం జరుగుతుంది ఎవరు ఇసుక పర్మిషన్తో కొనసాగిస్తున్నారు ఎవరు ఇసుక పర్మిషన్ లేకుండా తరలిస్తున్నారు అనే విషయాలు. రోజు దినపత్రికల్లో చానల్లో వెలుగులోనికి వస్తున్నాయి. మరి దీన్ని అరికట్టవలసిన బాధ్యత ఎంతైనా ప్రభుత్వం పైన జిల్లా అధికారుల పైన ఉంది. ఏది ఏమైనా జిల్లా అధికారులు స్పందించి అధికారికంగానే అన్ని పర్మిషన్లతోనే ఇసుక రవాణా చేసే విధంగా చూడాలి అని గ్రామస్తులు జిల్లా ప్రజలు వాహనాదారులు అంటున్నారు.

# ప్రపంచాన్ని వణికించిన టాప్ 10 భూకంపాలు ఇవే

న్యూఢిల్లీ: రష్యా తీరంలో అత్యంత బలమైన భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రతతో ఈ భూకంపం సంభవించింది. ఈ నేపథ్యంలో ప్రపంచాన్ని వణికించిన 10 అతి బలమైన భారీ భూకంపాలను చూద్దాం.-చిలీలోని బియోబియా ప్రాంతంలో 1960 మే 22న రిక్టర్ స్కేలుపై 9.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ప్రపంచంలో ఇంతవరకూ సంభవించిన భూకంపాలలో ఇదే పెద్దది. 1,655 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా, 20 లక్షల మంది నిరాశ్రయులయ్యారు.-అమెరికాలోని అలస్కాలో 1964 మార్చి 27న 9.2 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. గ్రేట్ అలస్కా ఎర్త్క్వేక్ లేదా గుడ్ ఫ్రైడే భూకంపంగా దీనిని పిలుస్తారు. 130 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా, 2.3 బిలియన్ల ఆస్తినష్టం జరిగింది.-2004 డిసెంబర్ 26న ఇండోనేషియాలోని సమత్రా దీవుల్లో 9.1 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. 28,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దక్షిణ ఆసియా, తూర్పు ఆఫ్రికాలోని 11 లక్షల మంది నిరాశ్రయులయ్యారు.

# చిలుకా నగర్ డివిజన్ కు మరొకసారి నిధులను విడుదల చేసిన రేవంత్ సర్కార్

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సీతారామ కాలనీవాసులు

- హర్షం వ్యక్తం చేసిన చిలుకనగర్ డివిజన్ ప్రజానీకం




**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి ప్రత్యేక చొరవతో తో చిలుకనగర్ డివిజన్ లోని సీతారామ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీ, బీరప్పగడ్డ ప్రాంతాలకు సీసీ రోడ్ల పనుల నిమిత్తం కోటి 70 లక్షలు మంజూరు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆకిటి ఆగం రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేసిన సీతారామ కాలనీ వాసులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆగం రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ప్రజల సమస్యలపై నిరంతరం పని చేస్తూ ఉప్పల్ అభివృద్ధి కొరకై కావలసిన నిధుల్ని ప్రత్యేకంగా మంజూరు చేయించినందుకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి ,బజార్ జగన్ , కొంపల్లి బాలరాజ్ , బొట్టు రాజేష్ , తుమ్మల సందీప్ , సీతారామ కాలనీ అధ్యక్షులు రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ అధ్యేక్షురాలు అమరేశ్వరి , చిలుకనగర్ మహిళా అధ్యేక్షురాలు సుశీల , సీనియర్ నాయకులు తూర్పాటి జంగయ్య , శ్రీ రాములు , కిరణ్ , గండికోట గణేష్ , టైలర్ శ్రీను , సుబ్బారావు , సాయిలు , రాము గౌడ్ , రాములు , ప్రశాంత్ , శంకర్ , రాధా కృష్ణ, గీత తదితర నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రామంతపూర్ చిన్న చెరువు కట్టపై పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలు తొలగింపు

## - పర్యవేక్షించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు






**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్ ):**రామంతపూర్ చిన్న చెరువు కట్టపై ఇరువైపులా చెట్ల కొమ్మలు విపరీతంగా పెరిగి, వాకింగ్ చేసే ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించుతున్నట్లు సమాచారం అందడంతో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పిచ్చి మొక్కలు చెట్లు చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. హార్టికల్చర్ శాఖ, రాంకీ, జిహెచ్ఎంసి అధికారులను వెంటనే రంగంలోకి దింపి, చెరువు కట్టపై ఉన్న పిచ్చిమొక్కలు, అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగింపు పనులను ప్రారంభించారు. కట్టపై గుంటలు పడిన చోట మట్టి తో పూడ్చివేశారు. పనులు మూడు రోజులపాటు కొనసాగుతాయని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సూపర్వైజర్ నరసింహ రావు, రాంకీ సూపర్వైజర్ సుధాకర్, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, ఇరిగేషన్ ఏ.ఈ. సుధీర్, పడిగం నగేష్ పలువురు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులు విద్యార్థులకు పరిశోధన దిశగా ప్రేరేపిస్తాయి

- ఐ ఎస్ ఐ ఆర్, ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి

- లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ముగిసిన మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ( ఐ సి ఈ టి ఎస్ టి)- 2025








**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ లో మూడు రోజుల పాటు (జూలై 28 నుండి 30 వరకు) అత్యంత విజ్ఞానపరమైన, వినూత్నతతో నిండిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ( ఐ సి ఈ టి ఎస్ టి 2025) అంతర్జాతీయ సదస్సు బుధవారం ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఎస్ఐఆర్%-%ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తమ ప్రసంగంలో శాస్త్రీయ పరిశోధనలలో యువత చేరాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు.భారతదేశ భవిష్యత్తు సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించుతూ,ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు విద్యార్థులకు పరిశోధనా దిశగా ఆలోచించే ప్రేరణను అందిస్తాయని చెప్పారు. విజ్ఞానం ప్రపంచం నలుమూలల నుండి సంకలనం కావలసిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తూ,ఈ రకమైన అంతర్జాతీయ వేదికలు విద్యార్థులకు విశ్వవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకునే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు.డా.శ్రీనివాస రెడ్డిని కళాశాల డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ జాన్,ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి శాలువాతో సత్కరించి,స్మృతిచిహ్నం అందజేశారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్ జాన్ మాట్లాడుతూ,శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న కొత్తదారులపై జరిగిన సదస్సు విద్యార్థులలో సృజనాత్మకతను ఉత్తేజితం చేసిందని,వారు గ్లోబల్ వ్యాప్తంగా పరిశోధనా అవకాశాల వైపు దృష్టి పెట్టేలా మారుస్తుందని అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి మూడు రోజుల సదస్సు విశేషంగా స్ఫూర్తినిచ్చిందని, విద్యార్థులు,అధ్యాపకులు శాస్త్రీయ చర్చల్లో భాగస్వాములవడమే కాక, అంతర్జాతీయ మేధావులతో ప్రత్యక్షంగా మాట్లాడే అవకాశాన్ని కలిగిందని కొనియాడారు.సదస్సు కన్వీనర్ విజయ్ రెడ్డి ముగింపు సందేశం ద్వారా,మూడు రోజుల్లో జరిగిన శాస్త్రీయ పత్రాల ప్రజెంటేషన్లు,టెక్నికల్ సెషన్లు, ఇంటరాక్టివ్ డిస్కషన్లు అన్నీ కూడా ఈ సదస్సు స్థాయిని ఎంతో ఉన్నతంగా నిలబెట్టాయని పేర్కొన్నారు. ఆయన తన టీమ్‌కు, ముఖ్యంగా విద్యార్థుల భాగస్వామ్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఐక్యూఏసి సమన్వయకర్త ప్రశాంత్ సదస్సు విజయం వెనక పనిచేసిన బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మరిన్ని అద్భుత కార్యక్రమాలు నిర్వహించేందుకు కళాశాల సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ పరిశోధన పత్రాలకు అవార్డులు అందజేయడం, స్పీకర్లకు కృతజ్ఞతాపూర్వక సన్మానం వంటి ఘట్టాలు ముగింపు సభకు ప్రత్యేకతను తీసుకువచ్చాయి. సదస్సు విజయవంతంగా పూర్తవడాన్ని ఒక గొప్ప గౌరవంగా భావిస్తూ, పాల్గొన్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# రామాంతపూర్ శ్రీరామణపురం స్టమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.98లక్షల నిధులు మంజూరు

- కాలనీ ప్రతినిధులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసినఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ శ్రీరమణపురం లో హెచ్ పి. గోడౌన్ నుండి ఇరిగేషన్ నాలా వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ 98 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈపటికె ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే రామంతాపూర్ శ్రీరామణపురం లోని స్ట్రమ్ వాటర్ డ్రైనేజీ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇదే తరహాలో ఉ ప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామణపురం కాలనీ వాసులు పి. రాఘవేందర్ ,లుకాస్,సత్తి రెడ్డి,పోలిశెట్టి సుధాకర్,జి పాండు,బొల్లి రాజు,సాయిబాబా,పూస శ్రీనివాస్, .ఎన్.వి. పాఠక్,బి ఆనంద్ కుమార్,టి నవీన్ కుమార్,వి సుధాకర్,రాజేంద్ర ప్రసాద్,మహేష్,సంతోష్,శ్రీకాంత్ రెడ్డి,కిషోర్,ఎస్ సంతోష్, డేవిడ్ పాల్గొన్నారు.

## తాడేపల్లిలో వైఎస్. జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి తో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గురువారెడ్డికి పదవి దక్కడంతో అయన జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని దుస్సాలువతో సత్కరించి ధన్యవాదములు తెలిపారు.

# మల్లాపూర్ కు మరొకసారి నిధులను విడుదల చేసిన రేవంత్ సర్కార్

-హర్షం వ్యక్తం చేసిన మల్లాపూర్ డివిజన్ ప్రజానీకం




**ఉప్పల్, జూలై 30 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి సహకారం తో మల్లాపూర్ డివిజన్ లోని స్వామి వివేకానంద నగర్ కాలనీ, ఎస్ సి. బస్తీ, ఓల్డ్ మల్లాపూర్ ప్రాంతాలకు సీసీ రోడ్ల పనుల నిమిత్తం 74లక్షలు నిధులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా

గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎస్ సి. బస్తీ వాసులు, కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మల్లాపూర్ డివిజన్లో కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పీజీ.సుదర్శన్,బాలరాజ్ గౌడ్,కె.రాజేష్,వి.శ్రీనివాస్,కె.సాయి కిరణ్ గౌడ్,జమీలా,వి.జోష్,గట్టయ్య,మని,పర్వతాలు,మల్లు,నతీష్,కె.నరేష్ గౌడ్,రింకు,నజ్మా,శ్రావణి,ఇష్రాత్ బాను పాల్గొన్నారు.

## పొలంలోని మొక్కలకు బిందెలతో నీళ్లు పోపిస్తున్న రైతు లక్షింపల్లి ఓబులరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు అరకొరగా పడిన వర్షాలకు పత్తి ఇతర పంటలను సాగు చేశారు. వరుణుడు జాడ కనిపించకపోవడంతో కష్టాలు మొదలయ్యాయి.పత్తి మొక్కలు మొలక రాకపోవడంతో ఎలాగైనా బతికించుకోవాలని తపన పడుతున్నారు. ఈ కోవకు చెందిన రైతు లక్ష్యం పల్లి ఓబులరెడ్డి కూలీలను పెట్టి పొలంలో బిందెలతో నీరు తెప్పించి మొక్కలకు డబ్బాల ద్వారా నీరు అందిస్తున్నారు. కనీసం ఈ మాసంలోనైనా వర్షం కురవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నారు. వర్షం పడకపోతే పత్తి పంటకు నష్టి చెప్పే పరిస్థితులు ఏర్పడతాయని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## మానవ అక్రమ రవాణా నిర్మలన లో ప్రభుత్వ సంస్థలు స్వచ్ఛంద సంస్థలు

సమన్వయంతో పని చేయాలని మానవ అక్రమ రవాణా నిర్మలన లో క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రకాశం జిల్లా కలెక్టర్ఏ. తమిమ్ అన్సారీయా పేర్కొన్నారు బుధవారం జులై 30 అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ రూపొందించిన గోడపత్రికను హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చే ఆవిష్కరింప చేయడం జరిగినది

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మానవ అక్రమ రవాణాను అంతమొందించడంలో న్యాయ వ్యవస్థ మరియు పోలీసు వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. “మానవ అక్రమ రవాణా ఒక సామాజిక సమస్య మాత్రమే కాదు, ఇది గణంగా జరిగే సుస్థిరమైన ఆర్గనైజ్డ్ క్రైమ్. దీనికి వ్యతిరేకంగా కఠినమైన చట్టాలను అమలు చేయడం, ఇంటెలిజెన్స్ ఆధారిత విచారణలు జరిపి నిందితులను పట్టుకోవడం ఎంతో అవసరం” అని ఇందుకు భాదితులు తో పాటు సమాజం లోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు..

మానవ అక్రమ రవాణా నిరోధకం తో పాటు బాధితుల హక్కులు, గౌరవం, నష్టపరిహారం, మానసిక వైద్యం తో పాటు వారికీ జాప్యం లేకుండా పునరావాసం కల్పించడం ముఖ్యం అని తెలిపారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్లో “అక్రమ రవాణాను అరికట్టటానికి ప్రతి పోలీస్ అధికారులు, న్యాయవాది, మరియు సామాజిక కార్యకర్త కలసి పనిచేయాల్సిన బాధ్యత ఉంది” అనే నినాదం ప్రధానంగా ఉంది. చట్టాన్ని అమలు చేయడంలో సాంకేతికతను వినియోగించడం, వివిధ జిల్లాలు, రాష్ట్రాలు తో పాటు దేశాల మధ్య మరియు ఏజెన్సీల మధ్య సమన్వయం పెంపొందించటం, ఆర్థిక లావాదేవీలను గమనించి నెట్వర్క్లను ఛేదించటం వంటి చర్యలపై దృష్టి పట్టాలని పేర్కొన్నారు

అక్రమ రవాణా రహిత సమాజాన్ని రాష్ట్రాన్ని నిర్మించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ నిరంతర కృషి చేస్తుందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులుఎం. మురళి కృష్ణ, ఎస్కే మస్తాన్ వాలి పాల్గొన్నారు

# పెట్టుబడులతో రండి.. అవకాశాలు అందుకోండి..



సింగపూర్, జులై 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని. వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి. కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు.రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

డాల్ఫిన్ సిటీ.. బొటానికల్ గార్డెన్

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్శిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు.ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్-%వావీదీజ% మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

%మీావీజు, ూ్రా××జ%, జాయింట్ వెంచర్స్

పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫొలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. %మీావీజు% రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే %ూ్రా××జ%తో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## సినిమా థియేటర్ లో అగ్ని ప్రమాదం



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలో స్రవంతి సినిమా థియేటర్ లో మరమ్మత్తులు చేస్తుండగా ఒక్కసారిగా షార్క్ సర్క్యూట్ వల్ల బుధవారంభారీ అగ్ని ప్రమాదం సంభవించింది. హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేశారు .అప్పటికే స్క్రీన్ ప్రొజెక్టర్ ఆహుతి అయింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. సంఘటన గల కారణాలను యజమాన్యము నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అగ్ని మాపక సిబ్బంది కాలములో మంటలను ఆర్పేసినందుకు ఎమ్మెల్యే వారిని అభినందించారు.

# జిల్లా పర్యటనకొస్తున్నఆ అధినేతకు ఘన స్వాగతం చెప్పండి ..

## వైసిపి ఇన్చార్జి బుర్రా.మధుసూదన్ యాదవ్



**నమస్తే హైదరాబాద్ :** నెల్లూరు జిల్లాకు విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గారితో మూలాఖత్ కు, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కుటుంబ పరామర్శకు విచ్చేస్తున్న అధినేతకు స్వాగత సుమాంజలి పలికేందుకు సన్నద్ధం చేస్తూ మండల పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులతో పార్టీ కార్యాలయంలో సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అనుములు లక్ష్మీనరసింహం లింగసముద్రం అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి గుడ్లూరు అధ్యక్షులు కాపులూరి కృష్ణ ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర.రమేష్, కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ జిల్లా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ముప్పవరపు కిషోర్, బిల్లా రమణయ్య, రాష్ట్ర నాయకులు గణేశం గంగిరెడ్డి, చెరుకూరు బ్రహ్మయ్య, నియోజకవర్గ నాయకులు నల్లమోతు చంద్రమౌళి ,అమరనాథరెడ్డి, యరమల నాగభూషణం, ఉచ్చులూరి రవీంద్ర, పులి రమేషు రేణమాల.అయ్యన్న, ఎడ్ల మాధవరెడ్డి, తల్లపునేని గోపి, షేక్ రహీం, షేక్ దస్తగిరి భాష, మట్లె వేణుగోపాల్, కాపులూరి మధుసూదన్, అప్పన బోయిన రాజేష్, బద్ధిపూడి జయరావు, ఈర్ల.వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ వెంకట్రావు, పసుపులేటి.వెంకటేష్, జంగిలి ఇశ్రాయేలు,జిల్లెలమూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

# కలుగోళ శాంభవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కలుగోళ శాంభవి అమ్మవారిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, పట్టణ నాయకులతో కలిసి పరిశీలించారు,అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం కలుగోళ శాంభవి అమ్మవారి ప్రాంగణంలో శ్రావణమాసం సందర్భంగా ఆగష్టు 8వ తేదీ జరిగే సామూహిక శ్రీ వరలక్ష్మి వ్రతం కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపాడు లో ఘనంగా బి టి ఏ 25వ ఆవిర్భావ దినోత్సవం





**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రమైన ఉలవపాడు బహుజన టీచర్స్ అసోసియేషన్ బి టీ ఏ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం బిటిఏ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి. మండల. బి టి ఏ. ప్రధాన కార్యదర్శి.ధన్యాసి మురళి మోహన్. సభా పరిచయం చేయగా, ఉలవపాడు మండల శాఖ అధ్యక్షులు.పున్నేపల్లి శ్రీను. అధ్యక్షత వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ .డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే. ఏర్పడి ఉపాధ్యాయ సమస్యలతోపాటుసమాజంలోని బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తుందని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న. బి టి ఏ.రాష్ట్ర ఉపాధ్యక్షులు.మేడికొండ భాస్కరరావు. మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాము ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న.డి ఎ. బకాయిలను వెంటనే చెల్లించాలని ,మెరుగైన పిఆర్ సి .ఇస్తానన్న ప్రభుత్వం వెంటనే. ఐ ఆర్. ప్రకటించాలని కోరారు. కార్యక్రమానికి ముందుగా. బి టి ఏ. రాష్ట్ర సీనియర్ నాయకులు.సుదర్శన్ ప్రభాకర్. బి టి ఏ. జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు.దార్ల కోటేశ్వరరావు. జిల్లా నాయకులు.ఎద్దు శ్రీనివాసులు. మండల నాయకులు. ఎలిచర్ల కోటేశ్వరరావు, పాలేటి సుబ్బారావు.తాటి తోటి చంద్రమౌళి, దాసరి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని పోకూరు , బడేవారిపాలెం రైతుసేవ కేంద్రాలలో ఉద్యానవన అధికారి జ్యోతి ఆధ్వర్యం లో బుధవారంనిర్వహించారు. పండ్ల తోటలలో చీడ పీడల నివారణ, అధిక దిగుబడులకు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకి వివరించారు. ప్రభుత్వం వారు అందిస్తున్న వివిధ ఉద్యాన , వ్యవసాయ పథకాల గూర్చి వివరించారు. పండ్లతోటలు, కూరాయగయ తోటలను మరియు ఇతర వ్యవసాయ పంటలకు ఈ పంట లో నమోదు చేసుకోవలసిందిగా తెలియచేసారు. ఈకార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది చరణ్ సాయి , స్క అఫ్రిన్ రైతులు పాల్గొన్నారు.

# పధ్నాలుగు నెలలు అయినా హామీలను అమలు చేయరా? వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



**నమస్తే హైదరాబాద్ :** ,పట్టణంలోని 1 వ వార్డు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై సమావేశం బుధవారం నిర్వహించి అనంతరం వార్డులో పర్యటించిన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మోసం చేయడం చంద్రబాబు నైజమని అన్నారు. బుధవారం కందుకూరు పట్టణం 1 వార్డు లో బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ.. చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమం రచ్చబండ నిర్వహించారు. అనంతరం వార్డు లో పర్యటించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజల మొబైల్ ఫోన్ లలో క్యూ ఆర్ కోడ్ ను డౌన్ లోడ్ చేయించి ,స్కాన్ చేపించి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని,అదే విధంగా ఎన్నికలకు ముందు చంద్రబాబు ,కూటమి నేతలు సూపర్ సిక్స్ తో పాటువు143 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి పధ్నాలుగు నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోవడాన్ని వివరించారు. ప్రజా సంక్షేమం ఒక్క జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందన్నారు. గత ముఖ్యమంత్రి ఎన్నికల మ్యానిఫెస్టో ను ఒక పవిత్ర గ్రంధంలా భావించి హామీలన్నింటినీ అమలు చేయగా, నేడు చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టో అమలుపై దృష్టి సారించడంలేదన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు త్రికరణ శుద్ధితో సంతకాలు చేసిన బాండ్లను ప్రజలకు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి పధ్నాలుగు నెలలు దాటుతున్నా బాండ్లలో పేర్కొన్న ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా జాయింట్ సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూతు జాయింట్ సెక్రెటరీ గణేశం.గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు యరమల.నాగభూషణం, సీనియర్ నాయకులు,గేరా.మనోహర్,తలపనేని గోపి, కూరపాటి.వెంకట్రామిరెడ్డి యడ్ల మాధవరెడ్డి,నగల్ల నారయ్య, షేక్ రహీం, జిల్లెలమూడి కోటేశ్వరరావు,షేక్ సుల్తాన్, దస్తగిరి భాష,శ్రీరామ కుమారస్వామి, షేక్ రిజ్వాన్, మౌలాలి, పోటు వెంకట్రావు,మహేష్ బాబు, పగడాల నాగూరు, మల్లీబోయిన శివకృష్ణ, ముద్దబత్తిన శ్రీను, రామారావు, చేనికల నాగేశ్వరరావు, మస్తాను, గఫూరు, హరికృష్ణ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, పి.సుగుణచారి, డబ్బుకొట్టు ఆదియ్య, కొచ్చర్ల మోహన్, షేక్ బికారి తదితరులు పాల్గొనటం జరిగింది. వార్డులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేజర్ కాలువ నీటిని విడుదల చేసిన డిసి ఛైర్మన్-4 పంగులూరి. అంజయ్య



**నమస్తే హైదరాబాద్ :** ప్రతి చివరి ఎకరానికి నీరందిస్తామని డిసి ఛైర్మన్ -4 పంగులూరి. అంజయ్య అన్నారు. బుధవారం కారంపూడి మండలంలోని రామాపురం మేజర్ కు జలహారతి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పంగులూరి. అంజయ్య పెద్ద కాలువ నుండి రామాపురం మేజర్ కాలువ గుండా దిగువకు నీళ్ల ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మేజర్ కాలువల పూడికలను తీశాము. గత ప్రభుత్వంలో ప్రజలకు చివరి ఎకరానికి నీరు అందక రైతులు ఎంత ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారధ్యంలో ప్రతి మేజర్ కాలువలను బాగు చేసి.. ప్రతి ఎకరానికి నీళు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సస్యరక్షణ చర్యలు చేపట్టండి: శాస్త్రవేత్త

రైతులు సాగు చేసిన పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ సుజాతమ్మ అన్నారు. బుధవారం మండలంలోని తిప్పాయ పల్లె, హుశేనాపురం గ్రామాల్లో రైతులు వేసిన పత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. రైతులకు తెగుళ్లపై అవగాహన కల్పిం చారు. సుజాతమ్మ మాట్లాడుతూ పత్తి పంటలో గులాబి పురుగు నివారణకు పంట వేసిన 25 రోజులకు వేపనూనె, 45-50 రోజులకు ప్రేపోనోపాస్, 115 రోజులకు ఎల్ఏఎండీఏ తరహాలో పిచికారి చేయాలని, పంటలో అక్కడక్కడ లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పెనుబంక తెగుళ్ల నివారణకు ఇమి డాప్రోఫైడ్ 80 మి.మీటర్లు ఎకరాకు డైపెంతూరియన 250 మిలీ మీటర్ల నీటితో కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు. ఆమె వెంట డీఆర్సీ ఏడీఏ జీఎం వేద మణి, ఓర్వకల్లు వ్యవసాయాధికారి మధు మతి, ఏఈవోలు భాస్కర్, మధు, వీఏఏ మాధవీలత, దేవకుమార్, రైతులు ఉన్నారు.

# చదివిన డిగ్రీ ఒకటి.. వైద్యం మరొకటి

మంచిర్యాల, జూలై 30 జిల్లాలో వైద్యం విచ్చలవిడిగా మారింది. అర్హతలు లేకున్నా వైద్య చికిత్సలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. తెలిసీ తెలియని వైద్యం చేస్తూ స్థానిక డాక్టర్లు రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు దారి తీస్తోంది. ఎంబీబీఎస్ అర్హతలతో ఏకంగా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు నడిపేవారు కొందరైతే...తాను చదువుకున్న డిగ్రీని కాదని, మరో విభాగంలో చికిత్స అందిస్తున్న వారు మరికొందరు ఉన్నారు.

- విచ్చలవిడిగా అనుమతులు...

రాష్ట్రంలో వైద్య విద్యలో ఎంబీబీఎస్తోపాటు ప్రత్యేక విభాగాల్లో పీజీ చేసిన వారికి ఆసుపత్రులు ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఆ ధ్రువీకరణ పత్రం ఉంటేనే వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు ఇవ్వాలనే నిబంధన ఉంది. అంతేగాకుండా ప్రతి ఐదేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ అనుమతులను రెన్యూవల్ కూడా చేసుకోవలసి ఉంటుంది. అయితే ఇవేమీ పట్టని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రైవేటు ఆసుపత్రులకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తోందన్న అపవాదు ఉంది. అర్హత సర్టిఫికేట్లను పూర్తిగా పరిశీలించకుండానే అనుమతులు మంజూరు కావడంతో కొందరు వైద్యులది ఆడిందే ఆటగా తయారైంది. ఇదే తరహాలో జిల్లా కేంద్రంలోని ఐబీ సమీపంలోగల ఓ ప్రముఖ వైద్యుడు నడుపుతున్న ఆసుపత్రికి వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు జారీ చేసింది. అదికూడా సదరు వైద్యుడు చేసిన డిగ్రీ ఒకటైతే... మరో విభాగంలో చికిత్సకు అనుమతులు జారీ చేయడం కొసమెరుపు. ఆసుపత్రుల కేటాగిరీని బట్టి వివిధ రకాల ధరలు నిర్ణయించి, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేసేందుకు వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఐబీ సమీపంలోగల అర్హతలేని వైద్యుడికి కూడా అనుమతులు మంజూరైనట్లు తెలుస్తోంది. జిల్లాలో ఎలాంటి అర్హతలు లేకుండా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారిపై టీజీఎంసీ కొరడా ఝళిపిస్తోంది. బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తూ సదరు నిర్వాహకులకు నోటీసులు జారీ చేస్తోంది. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని ఐబీ సమీపంలో నిర్వహిస్తున్న ఓ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికీ నోటీసులు జారీ చేసింది. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తి 24-04-2025న ఐబీ ప్రాంతంలోని సర్జికల్, లాపరోస్కోపిక్, మెటర్నిటీ, కిడ్నీ సెంటర్ను ఆశ్రయించారు. అతన్ని పరీక్షించిన ఆసుపత్రి వైద్యుడు (జనరల్ సర్జన్) బాధిత వ్యక్తికి కిడ్నీ చికిత్స అందిచారు. వైద్యం బెడిసికొట్టడంతో బాధితుడు తీవ్ర నొప్పితో బాధపడుతూ మరోచోట చికిత్స తీసుకున్నారు.

# ప్రతి రైతు పీఎండీఎస్ లను సాగు చేసుకోవాలి..

## జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం




**నమస్తే హైదరాబాద్ :** సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ కార్యాలయంలోప్రకృతి వ్యవసాయం 3 వ రోజు శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం ఎస్ పి ఎం యుమీరాబీ, వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఎడిశేషారెడ్డి

ఏవోలురవికుమార్ , గీత, జ్యోతి ,విజయ కుమార్ ఆయా మండలాల వి ఏ ఏ/ విహెచ్ ఏ లు ప్రకృతి వ్యవసాయం సైన్స్ బి హింద్ ఏపీ సీఎన్ఎఫ్ సార్వత్రిక సూత్రాలు ,4 చక్రాలు ,జీవామృతం, ఘనజీవామృతం,బీజామృతం ,గురించి తెలుసుకున్నారు. ప్రతి ఆర్.ఎస్.కె పరిధిలో ప్రతి ఒక్క రైతు పిఎండిఎస్ (నవధాన్యాలు) మోడల్స్ సాగు చేసుకోవాలని శిక్షణ పై అవగాహన కల్పించారు. ఏ గ్రేడ్ మోడల్స్ ను సాగు చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వివి ఏ లు, ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల గ్రీవెన్స్ డే లో అధికారులపై ఫిర్యాదు చేస్తున్న మస్తాన్ రావు..

**నమస్తే హైదరాబాద్ : నరసరావుపేట.** ఎస్సీ ఎస్టీ ల గ్రీవెన్స్ డే లో అధికారులపై ఫిర్యాదు చేస్తున్న కొండవీటి మస్తాన్ రావు శనివారం నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు క్రోసూరు మండలం ఈ వో పీ ఆర్ డి శ్రీనివాసరావు ఆవుల వారి పాలెం సెక్రెటరీ రవికుమార్ పై ఫిర్యాదు చేస్తూ. నేను సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామానికి కొన్ని అభివృద్ధి పనులు చేసినాను వాటి తాలూకు బిల్లులు అప్పటి సెక్రటరీలు షేక్ గౌస్ మరియు మహమ్మద్ రసూల్ నాకు రావలసిన బిల్లులను సెక్రటరీ లు ఇద్దరు వాళ్ల బంధువులు అకౌంట్లోకి వేసుకొని నాకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. నేను గత రెండు సంవత్సరముల నుండి గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి వద్దకు మరియు పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి వారికి కంప్లైంట్ చేస్తూ వస్తున్నాను. అయినాను నా సమస్య పరిష్కరించలేదు నాకు రావలసిన డబ్బులు ఇప్పించలేదు. నేను తేది 02/ 06/20 25 న నర్సాపేట లోని కలెక్టర్ కార్యాలయము నందు ప్రజా సమస్య ల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినాను. నా ఫిర్యాదును రిజిస్టర్ చేసి %ూాచీణ% 20250602955 గ ఇచ్చి తేదీ 02/07/2025 లోపు పరిష్కారం చేస్తాం అన్నారు. నాకు తెలియకుండా నా సంతకం లేకుండా శ్రీనివాసరావు. పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ఇద్దరూ కలిసి నేను జిల్లా కలెక్టర్ గారికి ఇచ్చిన ఫిర్యాదును క్లోజ్ చేసినారు.



జిల్లా కలెక్టర్ ఆఫీస్ వారు కూడా నా సమస్య పరిష్కారం అయిందని వారు కూడా క్లోజ్ చేసినారు. విషయం తెలుసుకున్న నేను ఈరోజు మరల ఎస్సీ ఎస్టీల గ్రీవెన్స్ డే లో నాకు తెలియకుండా నా సమస్యను క్లోజ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే గారికి ఫిర్యాదు చేసినాను.

# ఉపాధి హామీ శ్రామికుల అకౌంట్లలోకి నగదు



**నమస్తే హైదరాబాద్ :** ఉపాధి హామీ శ్రామికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రూ.605 కోట్ల వేతన బకాయిలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తం మరో రెండు, మూడు రోజుల్లో జమకానుంది.గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్నవారికి కేంద్రం రూ.2,500 కోట్లకు పైగా వేతనాలు చెల్లించాల్సి ఉంది. గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులకు 2025 మే 28 తర్వాత కేంద్రం ఇప్పటి వరకూ వేతనాలు విడుదల చేయలేదు. ఈ క్రమంలోనే బకాయిలు చెల్లించాలంటూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు ఏపీ ప్రభుత్వం ఇటీవల లేఖ రాసింది. దీంతో రూ.605 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా మొత్తాన్ని దశలవారీగా విడుదల చేయనున్నారు.మరోవైపు ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు అమల్లోకి తెచ్చింది. ఉపాధి హామీ పథకంలోని కూలీలకు ఇకపై డబ్బులు రావాలంటే.. రోజూ రెండుసార్లు ఫోటో తీసి ఆన్‌లైన్‌లో పెట్టాల్సి ఉంటుంది. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం కూలీలను రెండుసార్లు ఫొటో తీసి ఆన్‌లైన్‌లో ఉంచాల్సి ఉంటుంది. ఈ ఫోటోలను నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఉదయం 9 గంటలకు మొదటి ఫోటో.. సాయంత్రం 4 గంటలకు రెండో ఫోటో తీసి అప్‌లోడ్ చేయాలని కేంద్రం సూచించింది.మరోవైపు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీల ఫోటోలు తీస్తారు. ఆ ఫోటోలను పంచాయతీ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీనిపై ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే మండల స్థాయి అధికారులు ఎన్ని ఫోటోలను సరిగ్గా తీశారు, ఎన్ని ఫోటోలను సరిగా తీయలేదనేదీ సరిచూడాల్సి ఉంటుంది. ఇలా అన్ని గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20 శాతం వివరాలను మండలస్థాయి అధికారులు.. జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫోటోను జాగ్రత్తగా భద్రపరచాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల వాసుల కోసం ప్రవేశపెట్టారు. గ్రామీణ పేదల జీవనోపాధిని పెంచడంలో భాగంగా వారికి పని కల్పించేందుకు.. వ్యవసాయ పనులు లేనప్పుడు వారికి ఆదాయాన్ని అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో భాగంగా చెరువులు, కాలువలు, నీటి సంరక్షణ నిర్మాణాలు చేపడుతారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నియంత్రించేందుకు ఈ పథకం తెచ్చారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ను బలోపేతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్

**నమస్తే హైదరాబాద్ :** నల్లగొండ న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ లీగల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు.

శనివారం నల్గొండలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయం అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం



అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటిసి వంగూరు లక్ష్మయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య, ఏజీపీలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరయ్య, న్యాయవాదులు నామిరెడ్డి మోహన్ రెడ్డి, మెమీన్ రోషన్ జమీర్, ఉమా శంకర్, మేడ మోహన్ రెడ్డి, నఫీస్ ఫాతిమా, చక్రవర్తి ,పాశం నరేష్ రెడ్డి, మామిడి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి ,ఈ.దేవా, బిక్షపతి గౌడ్, రాజకుమార్, పొన్నం రవీందర్ ,రత్నారెడ్డి, లుక్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ ని మంజూరు చేయాలి

**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్దవడుగూరు ఆర్డిటి సభ్యులు సేవ్ ఆర్డిటి సేవ్ అ నంతపురం జిల్లా అని ని నా దాలతో నిరసన చేపట్టారు ఈ కార్యక్రమంలో వ్యక్తులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ పేదవారి కోసం ఇల్లు కట్టిం చింది స్కూల్ పిల్లల కోసం పాఠశాల నిర్మించింది ఆర్డిటి సంస్థ కులం గాని మతం కా ని చూడలేదు పేదరికం ఎక్క డుంటే అక్కడ సేవలు చేసిం ది పేదల కోసం భూముల స దరు చేయించిది మరియు హాస్పిటల్ లో ఒక రోజుకి మూడు వేల మందికి సేవ లందిస్తుంది తొమ్మిది వేల కో ట్లు ఖర్చుపెట్టి పేద విద్యార్థు ల కోసం విద్యకు ఖర్చు చే స్తుంది ఇలాగ అనేక సౌకర్యా లను కల్పించి న ఆర్టీసీని సంస్థను రక్షించు కుంటాం అనంత జిల్లాను కాపాడు కుంటాం అని నినాదాలతో ప్రజ ల సంక్షే మం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు

# ప్రకృతి శక్తితో 72 గంటల్లో ఆరోగ్య ఫలితాలు..



ఆగస్టు 1 నుంచి 4 వరకు జరిగే నాలుగు రోజుల ఈ శిక్షణలో ప్రకృతి శక్తుల ఆధారంగా ఆరోగ్యాన్ని సాధించే పద్ధతులు నేర్పనున్నారు. మందులు లేకుండానే శరీరంలోని సహజ శక్తులను చైతన్యం చేసి ఆరోగ్యాన్ని తిరిగి పొందే తత్వవిజ్ఞానాన్ని డా. బసవరాజ్ 15 ఏళ్లకు పైగా పరిశోధించి అభివృద్ధి చేశారు. ఇప్పటివరకు లక్ష మందికి పైగా రోగులకు చికిత్స చేసి మంచి ఫలితాలు సాధించడమే కాకుండా, దేశం అంతటా 5000 మందికి పైగా విద్యార్థులకు శిక్షణనిచ్చారు.

ఈ శిక్షణలో శరీర శక్తుల చైతన్యత, రంగుల సహాయంతో చికిత్స, శ్వాస నియమాలు, ఆహార నియమాలు వంటి అంశాలపై వివరంగా నేర్పించనున్నారు. మందులపై ఆధారపడకుండా ఆరోగ్యంగా జీవించే మార్గాన్ని ఈ శిక్షణ చూపిస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఇతర హీలింగ్ థెరపీలకు అనుబంధంగా కూడా ఈ పద్ధతిని ఉపయోగించుకోవచ్చు.

వంశీ హోలిస్టిక్ సెంటర్ అధినేత వంశీకృష్ణ మాట్లాడుతూ బసవ అక్యు అకాడమీ (బెంగళూరు ), వంశి హోలిస్టిక్ (హైదరాబాద్ ), గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో ఆరోగ్యంపై శాస్త్రీయ అవగాహనకు ఆసక్తి ఉన్న సాధారణ వ్యక్తులు,థెరపిస్టులు, హీలర్లుహోలిస్టిక్ హీలింగ్ ఫీల్డ్స్‌లో ఉన్నవారు,ఆరోగ్య మార్గదర్శిగా మారాలనుకునే యువత,ఇంటి ఆరోగ్య సేవకులుగా ఉండాలనుకునే గృహిణులుఈ శిక్షణను నేచుకోవచ్చు అన్నారు.ఈ కోర్సు కు స్పాట్ రిజిస్ట్రేషన్ లేదు.. ముందుగానే నమోదు చేయాలి. సీట్లు పరిమితంగా ఉన్నాయి అని తెలిపారు.దరఖాస్తు కోసం.. 95427 02549 / 78010 27649 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# 8 మంది గర్భని స్త్రీలకు 6 రకాల పౌష్టిక ఆహారాన్ని అందజేసిన-సత్యన్నసేన కొక్కంటిక్రాస్



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ సత్యన్న సేన సభ్యుల అధ్వర్యంలో ఎనిమిది మంది గర్భిణీ స్త్రీల కు ఆరు రకాల పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యన్న సేన సభ్యులు మాట్లాడుతూకరోనా సమయంలో, తరువాత కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ,దానికి కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌస్టిక ఆహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేయడం జరుగుతుంది. ప్రతి నెలా మా ప్రాంతం మా నోటీస్ కు వచ్చిన) లో ఉన్న నిరుపేద గర్భవతులకు నెలలు నిండేవరకు సత్యన్న సేన ఆధ్వర్యంలో పౌస్టికాహారం అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటి ఈ నెలతో మూడు సంవత్సరాలు నుండి గర్భిణీ స్త్రీ లకు పౌష్టికహారం అందజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం ఇంతటి గొప్పగా మూడు సంవత్సరాలు నుండి విజయంతగా ఈ కార్యక్రమం ముందరుండి నడిపిస్తున్న సత్యన్న సేన సభ్యులకు పేరు పేరున ధన్యవాదములు తెలియ జేశారు. ఇంతటి బ్రహుత్తరకార్యక్రమం నిర్వహించి, మాకు,మరియు మాకు పుట్టబోయే బిడ్డలకు మంచి పౌష్టికహారం అందిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, మరియు సత్యన్నసేన టీం సభ్యులకు, గర్భవతులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాత అయిన సత్యకుమార్ యాదవ్ (రాష్ట్ర వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి)గారికి ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో సత్యన్న సేన టీం సభ్యులు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నమస్తే హైదరాబాద్ :**ఆజాద్ నగర్ లో గల గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా "మొక్కలు నాటే కార్యక్రమం'' నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పచ్చదనానికి, ప్రకృతికి ప్రేమను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ముందుకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి.సుసీలాబాయి మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మనం నాటి ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఇచ్చే గొప్ప బహుమతి,అని తెలియజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామూహిక బాధ్యత, ప్రకృతి పరిరక్షణ పట్ల చైతన్యాన్ని కలిగించింది అని అన్నారు.

# సినిమా



## సౌందర్య స్నేహితురాలిగా నటించిన స్టార్ యాంకర్.

సినీ పరిశ్రమలో ఎలాంటి గ్లామర్ షో చేయకుండా టాప్ హీరోయిన్?గా కొన్ని సంవత్సరాలు కొనసాగారు సౌందర్య. సంప్రదాయపు పద్ధతిలో కనిపిస్తూనే.. ఎలాంటి స్కిన్ చేయకుండానే తన నటనతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో సౌందర్య స్థానం ప్రత్యేకం. కళ్లతోనే ఎన్నో భావాలను పలికించగల అరుదైన నటిగా గుర్తింపు పొందారు సౌందర్య. అందుకే ఆమెను అంతా అభినవ సావిత్రి అంటుండేవారు. టాలీవుడ్ లో అగ్రహీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్న సౌందర్య ఎక్కడా కూడా గ్లామర్ పాత్రలు చేయకుండా.. చీరకట్టుతోనే సూపర్ హిట్స్ అందుకున్నారు. ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్న సౌందర్య కేవలం 31 ఏళ్ల వయసులో లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. అయితే ఓ స్టార్ యాంకర్ సౌదర్యతో కలిసి నటించారన్న విషయం మీకు తెలుసా.? ఆమె ఎవరో కాదు.టెలివిజన్ లో స్టార్ యాంకర్ గా రాణిస్తున్న సుమ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎలాంటి షో అయినా.. ఎలాంటి ఈవెంట్ అయినా.. సుమ తన మాటలతో ప్రేక్షకులను అలరిస్తూ ఉంటుంది. ఎంత పెద్ద ఈవెంట్ అయినా సుమ అవలీలగా హ్యాండిల్ చేయగలదు. ఎన్నో టీవీ షోలు, టాక్ షోలు, సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్స్ చేసింది సుమ.. అయితే సుమ సినిమాల్లోనూ నటించిందని తెలుసా.. అవును సుమ కనకాల కొన్ని సినిమాల్లో నటించింది. ప్రభాస్ హీరోగా నటించిన వర్షం సినిమాలో ప్రభాస్ అక్కగా నటించింది. అలాగే ఈ మధ్య జయమ్మ పంచాయితీ అనే సినిమాలో నటించింది. సుమ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది.అలాగే సుమ అలనాటి అందాల తార సౌందర్యంతో కలిసి నటించిందని చాలా మందికి తెలియకపోవచ్చు.. అవును సుమ సౌందర్య కలిసి నటించారు. సౌందర్య, సుమ కలిసి నటించారన్న విషయం చాలా తక్కువ మందికి తెలుసు.. ఆ సినిమా పేరు కలిసి నడుద్దాం.! ఈ సినిమాకు కోడిరామకృష్ణ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో హీరోగా శ్రీకాంత్ నటించారు. 2001లో విడులైన ఈ సినిమాలో సుమ కనకాల చిన్న పాత్రలో నటించింది. సుమ ఈ సినిమాలో సౌందర్య స్నేహితురాలుగా కనిపించింది. ఇందుకు సంబందించిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియో పై మీరూ ఓ లుక్కేయండి.





## తేనెటీగల తేనే కాదు.. విషం సైతం ఔషధమే..!

తేనెటీగలు ప్రకృతి నుండి తేనెను సేకరిస్తాయి. ఇది ఔషధ గుణాలకు నిలయం. ఆయుర్వేదంలో తేనెను ప్రభావవంతమైన ఔషధంగా పరిగణిస్తారు. ఇది అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. తేనెటీగల నుండి వచ్చే తేనె ప్రయోజనాలు దాదాపు మనందరికీ తెలుసు. కానీ, తేనెటీగలు కుట్టినప్పుడు స్రవించే విషం కూడా శక్తివంతమైన ఔషధంగా పనిచేస్తుందని మీకు తెలుసా.? తేనెటీగలు రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని ఒక అధ్యయనం వెల్లడించింది. తేనెటీగ విషంలో ఉండే మెలిటిన్ అనే మూలకం రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలదని ఒక అధ్యయనంలో తేలింది. భవిష్యత్తులో ఈ విషాన్ని క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే%ా %ఆస్ట్రేలియాలోని హ్యారీ పెర్కిన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నివేదిక ఇటీవలి పరిశోధన ప్రకారం, తేనెటీగ విషం రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఇది ట్రిపుల్-నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ (%ుచీదీజ%) వంటి అత్యంత ప్రాణాంతక వ్యాధి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఈ పరిశోధన పశ్చిమ ఆస్ట్రేలియాలో జరిగింది. దీనిలో శాస్త్రవేత్తలు తేనెటీగలు, బంబుల్బీల విషాన్ని ఉపయోగించి పరిశోధనలు నిర్వహించారు. ఈ అధ్యయనం తేనెటీగ విషం రొమ్ము క్యాన్సర్ కణాలను వేగంగా నాశనం చేయగలదని, అయితే ఇది సాధారణ కణాలపై చాలా తక్కువ ప్రభావాన్ని చూపుతుందని వెల్లడించింది.

ఈ పరిశోధనలో గుర్తించబడిన కీలకమైన అంశం మెలిటిన్. ఇది తేనెటీగ విషం చిన్న ద్రవం. కానీ, ఇది ప్రభావవంతమైన పెప్టైడ్. మెలిటిన్ ట్రిపుల్-నెగటివ్ రొమ్ము క్యాన్సర్, %ఎజు=%2 రొమ్ము క్యాన్సర్ కణాల పొరను 60 నిమిషాల్లో పూర్తిగా నాశనం చేసింది. క్యాన్సర్ కణాల పెరుగుదల, విభజనను నియంత్రించే రసాయన సంకేతాలను కూడా మెలిటిన్ అణిచివేసింది. ఈ ప్రక్రియ క్యాన్సర్ కణాల జీవశక్తిని బాగా తగ్గించింది. అయితే సాధారణ కణాలు సురక్షితంగా ఉన్నాయి. మెలిటిన్‌ను కీమోథెరపీ మందులతో కలిపి ఉపయోగించవచ్చు. మెలిటిన్ క్యాన్సర్ కణాల పొరలో రంధ్రాలను సృష్టించగలదు. కీమోథెరపీ వంటి ఇతర మందులు కణంలోకి ప్రవేశించడాన్ని సులభతరం చేస్తుంది. ఈ కలయిక మౌస్ నమూనాలలో కణితి పెరుగుదలను గణనీయంగా తగ్గించగలిగింది. ఈ కలయిక అత్యంత దూకుడుగా ఉండే రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కొత్త దిశను అందించగలదని పరిశోధకులు అంటున్నారు.



## ఈ కూరగాయతో ఆ సమస్యలన్నీ హాంఫట్

బీరకాయ  చాలా మంది సాధారణంగా తినే కూరగాయ.. బీరకాయలో అనేక రకాల పోషకాలు ఉన్నాయి.. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్లు, ఖనిజాలు.. ఫైబర్ పుష్కలంగా ఉన్న బీరకాయను క్రమం తప్పకుండా తీసుకుంటే.. పలు సమస్యలను నివారించవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీరకాయతో చేసిన వంటకాలను చాలా మంది ఇష్టంగా తింటారు.. బీరకాయ కూర, చట్నీతోపాటు పలు రకాల వంటకాలు తయారు చేసుకుంటారు. ఇతర కూరగాయలతో పోలిస్తే.. బీరకాయ మృదువుగా, సులభంగా కరుగుతుంది.. కావున.. దీన్ని వండడానికి ఎక్కువ శ్రమ పడాల్సిన అవసరం ఉండదు.. అంతేకాకుండా.. బీరకాయను ఇతర కూరలతో కలిపి కూడా సులభంగా వండుకుని తినవచ్చు.. బీరకాయలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. బీరకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి శారీరక, మానసిక ఆరోగ్యానికి అవసరం.. అందుకే బీరకాయను తినాలని నిపుణులు సూచిస్తున్నారు.

ముఖ్యంగా బీరకాయలోని ఔషధ గుణాల గురించి ఆయుర్వేదంలో కూడా ప్రస్తావించారు. ఇలా ఎన్నో పోషకాలున్న బీరకాయను క్రమం తప్పకుండా తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.. పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారు..? వాటి వివరాలను తెలుసుకోండి..

బీరకాయలో శరీరంలో ఇన్సులిన్ లాగా పనిచేసే కొన్ని సహజ పదార్థాలను కలిగి ఉంటుంది.. అందుకే ఇది డయాబెటిక్ రోగులకు కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారు ఈ బీరకాయను రాత్రి భోజనంలో తీసుకుంటే మంచిది.. ఉదయం నాటికి వారి రక్తంలో చక్కెర పూర్తిగా నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

బీరకాయ జీర్ణక్రియను మెరుగుపరిచే, రక్తాన్ని శుద్ధి చేసే కూరగాయ. ఇది మలబద్ధకం, గ్యాస్ట్రైటిస్, అజీర్ణం వంటి కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

కడుపు సమస్యలు ఉన్నవారికి బీరకాయ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీని వినియోగం శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా.. ప్రేగులను శుభ్రం చేస్తుంది.

బీరకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ పరిస్థితి మెరుగుపడుతుంది. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది. దీనిని జుట్టు, చర్మ సంరక్షణ కోసం కూడా ఉపయోగిస్తారు.

బీరకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి.. అంతేకాకుండా శక్తికి మూలంగా దీనిని పరిగణిస్తారు. ఇందులో అధిక మొత్తంలో నీరు, ఫైబర్ ఉంటాయి.. ఇది ఆకలిని నియంత్రించి.. బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

బీరకాయలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది.. అంతేకాకుండా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించి.. ఆరోగ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది..

## పాకిస్తాన్‌తో మేం ఆడనే ఆడం.




: వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (%ఔజూ%) 2025 సెమీఫైనల్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టుతో తలపడేందుకు ఇండియా ఛాంపియన్స్ ఆటగాళ్లు నిరాకరించారు. ఇప్పటికే ఉత్కంఠగా మారిన ఈ టోర్నమెంట్‌లో ఈ పరిణామం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

తాజా సమాచారం ప్రకారం, గురువారం జరగాల్సిన ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ మధ్య సెమీఫైనల్ మ్యాచ్‌ను ఇండియా ఛాంపియన్స్ ఆడటానికి సిద్ధంగా లేదు. ఈ టోర్నమెంట్ గ్రూప్ దశలో కూడా ఇరు జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు చేసిన విషయం తెలిసిందే. అప్పట్లో పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో భారత ఆటగాళ్లు (శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్ వంటివారు), ప్రధాన స్పాన్సర్ ఈజీమైట్రిప్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. “ఉగ్రవాదం, క్రికెట్ కలిసి సాగలేవు” అనే నినాదంతో వారు మ్యాచ్‌ను బహిష్కరించారు.

ఇప్పుడు సెమీఫైనల్‌లో మరోసారి పాకిస్తాన్‌తో తలపడాల్సి రావడంతో, ఇండియా ఛాంపియన్స్ ఆటగాళ్లు తమ పాత వైఖరికే కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈజీమైట్రిప్, టోర్నమెంట్ ప్రముఖ స్పాన్సర్‌లలో ఒకటి, మరోసారి ఈ మ్యాచ్ నుంచి తమ స్పాన్సర్‌షిప్‌ను ఉపసంహరించుకుంది. “మా సంస్థ భారత్‌కు అండగా నిలుస్తుంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంతో సంబంధాలను సాధారణీకరించడానికి ప్రయత్నించే ఏ కార్యక్రమానికి మేం మద్దతు ఇవ్వలేం” అని ఈజీమైట్రిప్ సహ వ్యవస్థాపకుడు నిశాంత్ పిట్టి ఒక ప్రకటనలో తెలిపారు.శిఖర్ ధావన్ ఇప్పటికే దీనిపై స్పందిస్తూ, “గతంలోనే ఆడనప్పుడు, ఇప్పుడు కూడా ఆడను” అని తేల్చి చెప్పినట్లు సమాచారం. దేశభక్తి, క్రీడా స్ఫూర్తి మధ్య తలెత్తిన ఈ సంఘర్షణ క్రికెట్ అభిమానులలో భిన్న అభిప్రాయాలకు దారితీసింది. కొందరు ఆటగాళ్ల నిర్ణయానికి మద్దతు తెలుపుతుండగా, మరికొందరు క్రీడను రాజకీయాలకు అతీతంగా చూడాలని వాదిస్తున్నారు.

ఈ పరిణామం డబ్ల్యూసీఎల్ 2025 సెమీఫైనల్ భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితిని సృష్టించింది. టోర్నమెంట్ నిర్వాహకులు ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటారో, మ్యాచ్ జరుగుతుందా లేదా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా, ఇండియా-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌పై రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం మరోసారి స్పష్టంగా కనిపించింది.

## భారత్ వాకౌట్.. కట్‌చేస్తే.. ఫైనల్ చేరిన పాకిస్తాన్..

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (%ఔజూ%) 2025 టోర్నమెంట్‌లో భారీ ప్రకంపనలు సృష్టిస్తూ, సెమీఫైనల్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టుతో తలపడేందుకు ఇండియా ఛాంపియన్స్ ఆటగాళ్లు నిరాకరించారు. ఇప్పటికే ఉత్కంఠగా మారిన ఈ టోర్నమెంట్‌లో ఈ పరిణామం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొన్ని నివేదికల ప్రకారం, ఈ నిర్ణయంతో భారత్ టోర్నమెంట్ నుంచి అధికారికంగా వైదొలిగింది. దీంతో పాకిస్తాన్ నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించింది.

గురువారం జరగాల్సిన ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ మధ్య సెమీఫైనల్ మ్యాచ్‌ను ఆడటానికి భారత ఆటగాళ్లు సుముఖత వ్యక్తం చేయలేదు. ఈ టోర్నమెంట్ గ్రూప్ దశలో కూడా ఇరు జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ భద్రతా కారణాలు, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా రద్దు చేయబడిన విషయం తెలిసిందే. అప్పట్లో పహల్గామ్ ఉగ్రదాడి వంటి ఘటనల నేపథ్యంలో భారత ఆటగాళ్లు, ప్రధాన స్పాన్సర్ ఈజీమైట్రిప్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. “ఉగ్రవాదం, క్రికెట్ కలిసి సాగలేవు” అనే నినాదంతో వారు మ్యాచ్‌ను బహిష్కరించారు.

సెమీఫైనల్‌లో మరోసారి పాకిస్తాన్‌తో తలపడాల్సి రావడంతో, యువీ, శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్ వంటి భారత ఛాంపియన్స్ ఆటగాళు తమ పాత వైఖరికే కట్టుబడి ఉన్నారు. తాము పాకిస్తాన్‌తో ఆడబోమని స్పష్టంగా తెలియజేశారు. ఈజీమైట్రిప్, టోర్నమెంట్ ప్రముఖ స్పాన్సర్‌లలో ఒకటి, మరోసారి ఈ సెమీఫైనల్ మ్యాచ్ నుంచి తమ స్పాన్సర్‌షిప్‌ను ఉపసంహరించుకుంది. “మా సంస్థ భారత్‌కు అండగా నిలుస్తుంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంతో సంబంధాలను సాధారణీకరించడానికి ప్రయత్నించే ఏ కార్యక్రమానికి మేం మద్దతు ఇవ్వలేం” అని ఈజీమైట్రిప్ సహ వ్యవస్థాపకుడు నిశాంత్ పిట్టి పునరుద్ఘాటించారు. “కొన్ని విషయాలు క్రీడ కంటే గొప్పవి. దేశమే ముందు, వ్యాపారం ఆ తర్వాత” అని ఆయన పేర్కొన్నారు. శిఖర్ ధావన్ గతంలోనే దీనిపై స్పందిస్తూ, “గతంలోనే ఆడనప్పుడు, ఇప్పుడు కూడా ఆడను” అని తేల్చి చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు టీమిండియా లెజెండ్స్ తీసుకున్న ఈ నిర్ణయం దేశభక్తి, క్రీడా స్ఫూర్తి మధ్య తలెత్తిన సంఘర్షణను మరోసారి హైలైట్ చేసింది. క్రికెట్ అభిమానులలో దీనిపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆటగాళ్ల నిర్ణయానికి మద్దతు తెలుపుతుండగా, మరికొందరు క్రీడను రాజకీయాలకు అతీతంగా చూడాలని వాదిస్తున్నారు.

ఈ పరిణామం డబ్ల్యూసీఎల్ 2025 సెమీఫైనల్ భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితిని సృష్టించింది. టోర్నమెంట్ నిర్వాహకులు ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటారో వేచి చూడాలి. ఏదేమైనా, ఇండియా-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌లపై రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం మరోసారి స్పష్టంగా కనిపించింది. ఈ నిర్ణయం పాకిస్తాన్‌ను నేరుగా ఫైనల్‌కు పంపిందని మీడియా నివేదించింది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..